# విశాలాంధ్ర

## శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

## మాట తప్పని సీఎం జగన్: ఎంపీ

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: మాట తప్పని సీఎం జగన్మోహన్ రెడ్డి తాను చెప్పిన అన్ని హామీల ను నెరవేర్చారని నెల్లూరు ఎంపీ,రూరల్నియోజకవర్గ ఇంచార్జ్ఆదాలప్రభాకర్రెడ్డి ప్రశంసించారు. ఎన్నికలముందుఇచ్చినహామీలనే కాకుండా దేశంలోనేఎక్కడాలేనివిధంగా సంక్షేమాన్ని విస్తృత స్థాయిలో అమలుపరిచారని కొనియాడారు. రూరల్ పరిధిలోని 37వ డివిజన్లో కార్పొరేటర్ బొబ్బ లశ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో, 26వ డివిజన్ లో ఇన్చార్జులు పుల్లూరు చంద్రమౌళి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, సన్నపరెడ్డి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు తాను ఇచ్చిన హామీల్లో 20 శాతం కూడా అమలు చేయలేదని విమర్శిం చారు. అప్పుడు ఏమి చేయని ఆయన, ఇప్పుడు ఏదో చేస్తానని అభూత కల్పనలు సృష్టిస్తున్నారని విస్మయం వ్యక్తం చేశారు.ఆయనఏం మాట్లాడినా ఇప్పుడుఎవరూ నమ్మబోరన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా రాబోయేది సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మేనని నమ్మకాన్నివ్యక్తంచేశారు.ప్రభుత్వ స్కూళ్లలో మునుపెన్నోడు లేని అద్భుత సౌకర్యాలతో పాటు పేదల ఆరోగ్యం కోసం ఎన్నో ఆసుపత్రులు నిర్మించి డాక్టర్లను నియమించారని తెలిపారు. ఇన్ని సౌకర్యాలు కల్పించిన సీఎం జగన్మో హన్ రెడ్డికి పేదల తరఫున తన కృతజ్ఞతలు తెలిపారు. 37వ డివిజన్లో 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ఇప్పటివరకు 2.80 కోట్ల రూపాయలతో పనులు చేపట్టామన్నారు. మరో 50 లక్షల రూపాయలు విడుదల చేస్తా మని తెలిపారు. 26వ డివిజన్లో 35 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశా మని, ఇంకా కోటి రూపాయలు ఇక్కడ అవసరాలకు ఖర్చు పెడతామని తెలిపారు. నెల్లూరు రూరల్లో150కోట్లరూపాయలతో పనులు కొనసాగుతున్నాయని, జిల్లాలోరూరల్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ చేస్తామని ఈసంద ర్భంగా ప్రకటించారు.ఇంత అభివృద్ధి చేస్తున్న సీఎం జగన్మోహన్రెడ్డినితననుఆశీర్వదించాలని కోరారు.

**శ్రీరాజరాజేశ్వరిఅమ్మవారిఆలయంల:** శ్రీ రాజేశ్వరి అమ్మవారిఆలయంలో శుక్రవారంఅన్నదానాన్నిప్రారంభించారు.అంతకుముందు శ్రావణశుక్రవారం సందర్భంగాఅమ్మవారినిదర్శించుకుని పూజలు చేశారు. డివిజన్ ఇంచార్జ్ మదన్ మోహన్ రెడ్డి ఆయనను సాదరంగా స్వాగతించారు.ఈ కార్యక్రమాల్లో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, నెల్లూరు రూరల్ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, బొబ్బల శ్రీనివాస యాదవ్, మూలె విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, అవినాష్, సత్తార్, సుధాకర్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, మైపాడు అల్లా బక్షు,జడ్పిటిసిమల్లుసుధాకర్రెడ్డి,వంశి, శ్రీకాంత్రెడ్డి,పెంచల్రెడ్డి, రాజేష్,నిజాముద్దీన్, నరసింహారావు, హరిబాబు యాదవ్, టీవీఎస్ కమల్, బాబ్జి, సునీల్ రెడ్డి, సూరిబాబు, పవన్ కుమార్రెడ్డి ,తలారివితల్,ఖలీల్,నాయబ్రసూల్,మేఘనాథ్సింగ్,పిండిసురేష్,గురవారెడ్డిపాల్గొన్నారు.

## 14వ డివిషన్లో డ్రైయిన్స్ పనులకు ఎమ్మెల్యేచే శంకుస్థాపన

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలోని 14వ డివిజన్ ఏ.సి.నగర్ మెయిన్ రోడ్డు గిరిజన సంఘం వద్ద రూ.20 లక్షలతో నిర్మిస్తున్న డ్రెయిన్స్ పనులకు నగర శాసన సభ్యులు డాక్టర్ పి. అనీల్కుమార్ శంకు స్థాపన చేసి, డివిజన్ కు సంబంధించి మరో రూ.60 లక్షలతో డ్రెయిన్ల పనులకు టెండర్లు పిలవబోతున్నామని, అలాగే ఇంకా ఏమైనా పనులు వుంటే వాటికి సంబంధించి అన్నీ పనులు పూర్తి చేసేందుకు ఎంత ఖర్చు అవుతుందో అంచనాలు వేయాలని అధికారులకు సూచించామన్నారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కర్తం ప్రతాప్రెడ్డి, వై.ఎస్. ఆర్.సి.పి.నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ళ బాలికలపై మృగాళ్ళ దాడులు అత్యంత గర్హనీయం

---- కావలి ఉమెన్ ఫోర్స్ మండిపాటు ----

విశాలాంధ్ర - కావలి: ఆరేళ్ళ బాలికలపై మృగాళ్ళ దాడులు అత్యంత గర్హనీయం అని కావలి ఉమెన్ ఫోర్స్ మండిపడింది. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరు కోటగడ్డ వీధిలో ఆరేళ్ళ బాలికపై యస్ కె మున్వర్ సుల్తానా అత్యాచార ఘోరం మరువక ముందే, వరికుంటపాడులో మూగ చెవిటి అయిన ఆరేళ్ల పాపపై అదే ఎస్టీ కాలనీకి చెందిన మాల్యాద్రి అత్యాచారం చేసిన దుర్ఘటన వావి వరసలతో నిమిత్తం లేకుండా పసిబాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు లెక్కలకు అందనంతగా పెరిగిపోతూ, ఆడపిల్లలకు ఈ సమాజంలో మాన ప్రాణాలకు దిక్కులేదని నిరూపిస్తున్నాయన్నారు. ఆడపిల్లలకు, వారిని కన్న తల్లితండ్రులకు అభద్రతాభావం రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు తెచ్చినా మానప్రాణహరణ జరగదని భరోసా ఇవ్వలేనపుడు పథకాలన్నీ నిష్ప్రయోజనం అన్నారు. "బేటీ బచావో, బేటీ పఢావో" నినాదం శుష్కవాదానికి, శూన్యహస్తానికి ప్రతీకగా మారిందన్నారు. దిశ, ఫోక్సో చట్టాలు మానవమృగాలకు ఏమాత్రం భయం కలిగించడం లేదన్నారు. అన్ని నేరాలకూ కారణమైన మద్యపానంపై ప్రభుత్వం అలసత్వం వహించడం, దశలవారీ మద్యనిషేధం ఆచూకీనే లేకపోవడం విచారకరం అన్నారు. మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన బిజెపి ఎంపి బ్రిజ్భూషణ్ పై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం, బిల్కిస్ బానో నిందితులను పక్షపాత ధోరణిలో విడుదలచేసి దురహంకారులు సన్మానించడం వంటి ప్రభుత్వ అలసత్వాలు మృగాళ్ళను ఆడపిల్లలపైకి ఎగదోయడమే అయింది అన్నారు. కథువాలో ఏడేళ్ళ ఆసిఫా బానో నుండి నిన్నటి వరికుంటపాడులో వికలాంగురాలైన ఆరేళ్ల పసిబాలికపై అత్యాచారం దాకా మహిళలపట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతూ "అత్యాచారభారత్"గా దేశానికి తలవంపులు తెస్తూ, ఆడపిల్లలలో అభద్రతను పెంచడం చేస్తుందన్నారు. మణిపూర్ లో దుశ్శాసన పర్వం నడచి నాలుగు నెలలు అయినా ప్రధాని ఇందాకా మణిపూర్ సందర్శించి, బాధితులను పరామర్శించని నియంతృత్వ ధోరణి మరిన్ని నేరాలను ప్రోత్సహిస్తున్నట్లు కావలి ఉమెన్ ఫోర్స్ అభిప్రాయపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మద్యనిషేధం విధించాలని, ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. మణిపూర్కు ప్రధానమంత్రి ఇకనైనా వెళ్ళి , బాధితుల్లో భరోసా కలిపించి, బేటీల పట్ల తమకున్న గౌరవాన్ని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఆడవారిని ఓట్లబ్యాంక్ గా చూడటం మానాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద, కార్యదర్శి జి. అమరజ్యోతి, చైర్ పర్సన్ యస్. ప్రభావతి, వైస్ చైర్ పర్సన్ పార్వతీ శంకర్ పాల్గొన్నారు.

## 100 మంది గిరిజనులకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పేదలకు అన్నదానం చేశారు. పట్టణానికి చెందిన గణేశం హజరత్ రెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు గణేశం అజయ్ కుమార్ రెడ్డి, గంగి రెడ్డి 100 మంది గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి, గంగి రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి హజరత్ రెడ్డి వర్ధంతి సంద ర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. గతంలో కూడా మా తండ్రి జ్ఞాపకార్థంగా పేదలకు సేవలందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ తల్లిదండ్రుల పేర్లు మీద, తమ కుటుంబం తరపున సేవలను కొనసాగిస్తామని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేడు సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. హజరత్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, సురేంద్ర,షేక్.షఫీ పాల్గొని అన్నదానం చేశారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

----- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి -----

విశాలాంధ్ర - బ్యూరోనెల్లూరు : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. జవహర్రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై జిల్లాల్లో జరుగుచున్న ఫ్యామిలీ పీజీషియన్ విధానం అమలు, సుస్థిర అభి వృద్ధి లక్ష్యాలలో భాగంగా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధన, మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు తదితర అంశాలపై చేపట్టాలసిన చర్యలపై సమీ క్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన ఫ్రెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, డిపిఓ సుస్మిత రెడ్డి, డీఈఓ గంగా భవాని, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, డిఎం అండ్ హెచ్ఓ డా. పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, ఐసిడిఎస్పిడి హేనా సుజన, హౌసింగ్ పిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఎస్.సి.డి./ సిడి సర్వేలో గుర్తించిన హైపర్ టెన్షన్, డయాబెటీస్ పేషంట్లను ఫ్యామిలీ డాక్టర్ విధానంలో డాక్టర్ తప్పక వైద్య చికిత్స అందిం చాల్సి ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ చికిత్స అందుకుని ఇంటివద్ద ఉన్నవారి వద్ద ఆసుపత్రిలో అందించిన సేవలు, లోపాలుపై ఎఎన్ఎంలు ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ యాప్ లో అప్ లోడ్ చేయాలని, ఆలస్యానికి అవకాశం ఇవ్వరాదని సూచించారు. ఎంతమంది 10వ తరగతి ఉతీర్ణత సాధిం చారు, వారిలో ఎంత మండి విద్యార్థులుపై తరగతుల్లో చేరారు. ఎంతమంది డ్రాప్ ఔట్ అయ్యారన్న విషయాలపై దృష్టి సారించి ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ ను మ్యాప్పింగ్ చేయాలని ప్రధాన కార్య దర్శి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు జరపాలని గుర్తించిన రక్తహీ నత వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టిక ఆహారం తప్పనిసరి అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత డేటాను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బరువు తక్కువ వున్న 5 సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికా హారం అందేలా చర్య లు చేపట్టాలన్నారు. విద్యాశాఖకి సంబంధించి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ సర్వేలో 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## అభివృద్ధి పథంలో కోడూరుపాడు గ్రామం ఆదర్శం : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: రూరల్ నియోజకవర్గంలో కోడూరుపాడు ఒక ఆదర్శ గ్రామమని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. కోడూరుపాడులో శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆదాల మాట్లాడుతూ' 'కోడూరుపాడు గ్రామంతో నాకు గత 20 ఏళ్లుగా అనుబంధం ఉంది. ఇది ఇంకో 20 ఏళ్లు కొనసాగాలన్నదే నా కోరిక. ఈ గ్రామానికి వచ్చిన నాకు ఇచ్చిన అపూర్వ స్వాగతం జీవితంలో మర్చిపోలేను. ఈ అభిమానం, ఆప్యాయతలను ఎప్పటికీ గుర్తుం చుకుంటాను. కోడూరుపాడులో నాయకులైన కమలాకర్ రెడ్డి, పరమేశ్వర్రెడ్డి ఎన్నికల్లో నాకు పని చేయక పోయినా, వారు చెప్పిం దంతా నేను చేశాను. గ్రామ అభివృద్ధి ఇమిడి ఉండడమే అందుకు కారణం. 2014లో నేను ఇక్కడ ఇన్చార్జ్ అయ్యాక అవసరమైన ప్రతి పని చేశాను. రింగురోడ్డు వేశాను. ఇళ్ల స్థలాలు ఇచ్చాను. కాలనీ ఏర్పాటు చేశాం. ఒక గ్రామానికి ఏమేం కావాలో అన్ని కోడూరుపాడుకు చేశాం. ఇంతగా అభివృద్ధి చెందిన ఈ గ్రామానికి ఇప్పుడు లేఅవుట్లు వరుస కట్టాయి. ఇది చాలా సంతోషం కలిగి స్తోంది. ఒక గ్రామాన్ని చక్కగా అభివృద్ధి చేశామనే సంతృప్తి మిగి లింది. దానికి ప్రతిఫలమే ఈరోజు మీరు ఇచ్చిన ప్రేమాభి మానాలు. మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కూడా మీ గ్రామానికి అవసరమైన కొన్ని పనులు చేయడానికి ముందుకు రావడం సంతో షం. ఇంకా ఈ గ్రామంలో కొంతమందికి ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. రూరల్ నియోజకవర్గంలో 150 నుంచి 200 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అంతకుముందు ఈ కార్య క్రమం కోడూరు కమలాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ఎంపీ ఆదాలకు బత్తాయిలతో చేసిన భారీ దండతో స్వాగతం పలికారు. స్థానికులు కూడా అధిక సంఖ్యలో కదలి వచ్చారు. యువకులతో బైక్ ర్యాలీ జరిగింది. మేళ తాళాలు, బాణ సంచాలతో ఈ ప్రాంతంలో సం దడి నెలకొంది. ఎంపీ ఆదాల ప్రభాకర్రెడ్డిని ఒక ప్రత్యేక గుర్రపు బండిలోఊరేగింపుగా తీసుకు వెళ్లారు. కోడూరు కమలాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లుఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజు, పలువురు నగర కార్పొరేటర్లు, వైసీపీ నేతలు, స్థానిక నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రైతు పక్షపాతి

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా పేరుగాంచారని రైతుల కోసం అనేక పథకాలు పెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు.ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని లాంచనంగ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి,.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు .రైతు భరోసా కేంద్రాన్ని సర్పంచ్ దొరసానమ్మ ఎంపీటీసీ సుశీల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతు భరోసా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో రైతు భరోసా కేంద్రంలో దాదాపు పూర్తికావచ్చాయని ఆయన తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు ముందస్తుగా విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ సబ్సిడీలు పొందే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట ఏఎస్ పేట మండల%శీ% రాజవోలు సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్రెడ్డి, కటంరెడ్డి నరసింహారెడ్డి, తిరుపతి రెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు సంధాని భాష, ధర్మవరం నాయకుల రమణయ్య ,శ్రీహరి వెంకయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి ట్రాక్టర్ బోల్తా - 15 మంది గాయాలు

- చెరుకుమూడికి చెందిన పెళ్లి బృందం

విశాలాంధ్ర - మనుబోలు:శుక్రవారం ఉదయం పెళ్లి ట్రాక్టర్ ట్రకుతో సహా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చెరుకుమూడికి చెందిన 15 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారు ఐదు మంది పొదలకూరు పదిమంది నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు. చెరుకుమూడి చెందిన అమ్మాయిని పొదలకూరు మండలం రత్నగిరి గ్రామానికి చెందిన వ్యక్తితో శుక్రవారం ఉదయం పెళ్లి జరిగింది. పెళ్లికి వెళ్లిన పెళ్లికూతురు బంధువులంతా తిరిగి ట్రాక్టర్లో చెరుకుమూడి కొస్తు న్నారు. వడ్లపూడి నుండి ఇస్లాంపేట మధ్యలో ఈ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో 15 మంది వరకు గాయపడ్డారు. ట్రక్కులో ఉన్న వారంతాఈ ప్రమాదంలో గాయపడిన సమాచారం. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రమాద ఘటన గురించి తెలుసుకొని పరామర్శించినట్లు సమాచారం. ఎస్ఐ అజయ్ కుమార్ ఈ ఘటనపైన విచారణ జరుపుకున్నట్లుతెలిసింది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ (బాబు)

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: శాసన సభ్యులు మానుగుంట మహీధర్రెడ్డి సహకారం సిఫార్సుతో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జననేత సంక్షేమభివృద్ధి దాత ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్రెడ్డికి,శాసన సభ్యులు మాను గుంట మహీ ధర్రెడ్డికి, వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను. పార్టీ పురోభి వృద్ధికి, పటిష్ఠతకు తన వంతు సాయ శక్తుల కృషిచేస్తా నని తెలిపారు.కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలకు నా అభినందనలు.

## వైభవంగా వెంకయ్య స్వామి ఆరాధన మహోత్సవం

ఆలయానికి విద్యుత్ అలంకరణలు - భక్తుల భజనలు

వందలాదిగా పాల్గొన్న ప్రజలు

విశాలాంధ్ర - అనుమసముద్రం పేట: ఏఎస్ పేట మండలం చందులూరుపాడు గ్రామంలో వెలసివున్న భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి 23వ ఆరాధనా మహోత్సవము గురువారం వైభ వంగా నిర్వహించారు. ఆలయ పూజారుల ఆధ్వర్యంలో వెంకయ్య స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి చిరమనకు చెందిన వడ్లమూడి ప్రసన్న కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చిరమన ,జమ్మవరం చందలూరుపాడు ఏఎస్పేట తదితర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## నేడు ఆహా క్యాంటిన్ ప్రారంభం

విశాలాంధ్ర - కావలి: పట్టణం లోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా గల అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ వినాయక స్వామి గుడి వద్ద పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు ఆహా క్యాంటీన్ ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం చేస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఈగ కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కమిషనర్కు సమస్యలను తెలిపిన కామరాజు

విశాలాంధ్ర - కావలి: వైస్సార్సీపీ నెల్లూరు జిల్లా యస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు శుక్రవారం 19వ వార్డు లోని పలు సమ స్యలను మున్సిపల్ కమిషనర్ కిరణ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. స్వయంగా వార్డుకు ఆహ్వానించి డ్రైనేజ్, మంచినీటి, తదితర సమస్యలను ఆయన కమిషనర్ కు వివరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్ పారిశుద్ధ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలోవార్డులోనినాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## కిస్తీపురంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామాలయం వద్ద గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా వివిధ రుగ్మతలతో బాధపడు తున్న 258 మందిని డాక్టర్లు పరీక్షించి నారు వీరిలో 160 మంది వివిధ రకాల అనారోగ్యంతో బాధప డుతున్నారు. 98 మందికి కంటి పరీక్షలు నిర్వహించినారు వీరందరికీ ఉచితంగా రక్త పరీక్షలు ఈసీజీ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. వైద్య వైద్య శిబి రాన్ని నియో జకవర్గ తెలుగుదేశం నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు కాకర్ల సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు కిస్తీపురం గ్రామ ప్రజలు వారి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంపై సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని చాటిన చంద్రయాన్ - 3

-హర్షం వ్యక్తం చేసిన కౌసల్య యోజన కన్వీనర్ కుమార్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: చంద్రయాన్ 3 ఉపగ్రహం చంద్రుని పై విజయోత్సవంగా ల్యాండింగ్ అవడం, ప్రపంచ దేశాలకు భారతదేశ ఖ్యాతిని చాటిన్నట్లేనని, విశ్వకర్మ కౌసల్య యోజన సెల్ జిల్లా కన్వీనర్ ఆర్కాట్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కోట్లాది భారతీయుల కల నెరవేరిందని తెలిపారు. వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఘనత ఒక్క భారతదేశానికే దక్కిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు భారత దేశ ఘనత ప్రపంచ నలుమూలల చాటే విధంగా ఈ ప్రయోగ ల్యాండింగ్ జరిగిందని తెలిపారు. ప్రయోగ విజయవంతనికి కృషిచేసిన శాస్త్రవేత్తలు అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజనేతరులను గిరిజన జాబితాలో చేర్చొద్దు

-ఏఐవైహెచ్ పిఎస్ నాయకులు ప్రభాకర్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: గిరిజనేతరులను గిరిజన జాబితాలో ప్రభుత్వం చేర్చరాదని, ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సమితి జాతీయ అధ్యక్షులు వి.ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 34 గిరిజన తెగలు ఉన్నాయని తెలిపారు. ఈ గిరిజన తెగల జనాభా సుమారు 40 లక్షలు ఉన్నారని, అధికారికంగా పలువురు రాజకీయ నాయకులు తెలుపుతున్నారన్నారు. అత్యధిక జనాభా కలిగిన గిరి జనులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా గిరిజనేతర జనాభాను, గిరిజన జాబితాలో చేర్చితే గిరిజనులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెగల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దేశ వాలి పందులు చనిపో యాయని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చనిపోయిన పందుల యజమానులకు పరిహారం చెల్లించేలా అధికా రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ద్రాక్షం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఇట్ట వెంకటేశ్వర్లు, నాయకులు కే.ఆనంద్, ఎస్.పోతురాజుతదితరులు పాల్గొన్నారు.

## గద్దరన్న సంస్మరణ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ప్రజా వాగ్గేయకారుడు, కవి రచయిత విప్లవ దళిత బహుజన సాహిత్య సాంస్కృతిక సేనాని గద్దరన్న సంస్మరణ సభను రేపు అనగా శనివారం నాలుగు గంటలకు కందుకూరు అంబేద్కర్ విగ్రహ కూడలిలో జరుగుతుంది. గద్దరన్న మరణం తర్వాత ప్రగతిశీల ప్రజా స్వామ్య ఉద్యమాలకు దిశానిర్దేశం కొరవడింది. ప్రజా వాగ్గేయకా రుడిగా జీవించినంత కాలం ప్రజల కొర కు రాసిన రాత ప్రజల పక్షాన పాడిన పాట ప్రజలే ప్రాణంగా బతికిన ఆయన స్ఫూర్తిని మన్ననం చేసుకుంటూ "గద్దరన్న జ్ఞాపకాలతో" సంస్మ రణ సభ జరుగుతోంది. ఈకార్యక్రమంలో ప్రజా కళాకారుల విమలక్క, ఏపూరి సోమన్న, జయరాజు,చంద్ర నాయక్ ,కె.నాంచార్లు , లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొంటారు ఈసభకు విప్లవ దళిత బహుజన ప్రజలు ప్రజా స్వామిక వాదులు మేధావులు రచయితలు కవులు కళాకా రులు విద్యార్థులు యువత మహిళలు అందరూ ఈ సంస్మరణ సభకు హాజరు కావాలని కోరుతున్నాం. గద్దరన్న సంస్మరణ సభ శని వారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం అవుతుంది అన్నీ వర్గాల ప్రజలు పాల్గొని గద్దరన్నకు ఘనమైన నివాళులు అర్పిం చాలని అన్నారు ఈకార్యక్రమంలో వివిధ వామపక్ష విప్లవ దళిత బహు జన ప్రజా సంఘాల నాయకులు హాజరు అవుతారు. అందరూ ఇదే ఆహ్వానంగా భావించి ఈ సంస్మరణ సభలో పాల్గొన్న గలరనీ బి.వెం కటేశ్వర్లు పాలేటి కోటేశ్వరరావు ముప్పవరపు కిషోర్ కళ్ళగుంట మోహ నరావు గాండ్ల హరిప్రసాద్ బూసి సురేష్ పానుగోటి ప్రభాకర్ షేక్ గౌస్ బెజవాడ కొండయ్యరావినూతలముత్తుకసుకుర్తి.మాల్యాద్రి గేరాచిరంజీవి చనమాల కోటేశ్వరరావు దాసరి మల్లిఖార్జున తదితరులు కోరారు.

## కూరగాయలు వద్దు ... పచ్చడి మెతుకులే ముద్దు

- లింగసముద్రంలో కూరగాయల ధరలకు అడ్డు ఆపు లేదా
- మార్కెట్ కన్నా 30% అధికంగా ధరలు
- ఇదెక్కడి అన్యాయం అంటున్న ప్రజలు
- అసలు అధికారులు ఉన్నారా ఉంటే ఏమి చేస్తున్నారు ప్రశ్నిస్తున్న ప్రజలు

విశాలాంధ్ర - లింగసముద్రం : నిన్న మొన్నటి వరకు కొండెక్కిన టమేటా మిర్చి ధరలతో కూరగాయలు అంటేనే భయపడిన ప్రజలు ప్రస్తుతం కొంతమేర ధరలు అదుపులోకి వచ్చి తక్కువ ధరలకు లభిస్తున్న లింగసముద్రంలో కూరగాయలు కొనాలి అంటేనే అన్ని వర్గాల ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్న విధంగా దారులు ఉన్నాయి మరోవైపు పేదలు పెరిగిన ధరలకు కూరగాయలే వద్దు పచ్చడి ముద్దు అనే విధంగా మానసిక ఆవేదన చెందు తున్నారు. బహిరంగ మార్కెట్ కన్నా లింగసముద్రంలో ఉన్న నాలుగు కూరగాయల దుకాణాల్లో 30% వరకు అధికంగా ధరలు వ్యాపారులు నిర్ణయించి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వినియో గదారుల నుండి వస్తున్నాయి. మండలంలో వ్యాపారులు కూరగాయలు కందుకూరు నుండి లింగసముద్రానికి తరలిస్తుంటారు రవాణా చార్జీలు కలుపుకొని కిలోకి రెండు నుండి మూడు రూపాయలు అదనంగా వసూలు చేస్తే ఈ ధరల పెరుగుదల ఉండేది కాదు అత్యాశకు పోయిన వ్యాపారులు కిలోకి 20 నుండి 30 రూపాయలు వరకు అధికంగా ధరలు నిర్ణయించి ప్రజల నుండి దోసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి ఉదాహరణకు కందుకూర్లో కిలో టమేటా 40 రూపాయలు ఉన్న నేపథ్యంలో 45 రూపాయలు నిర్ణయించి విక్రయించిన ప్రజలకు బారు ఉండేది కాదు కిలో 60 రూపాయలలెక్కన విక్రయించటం మరి దారుణం అనే ఆరోపణలు వస్తున్నాయి ఎంత జరుగుతున్న నిరంతరం పర్యవేక్షించే ధరలను అదుపు చేయాల్సిన అధికారులు అసలు ఉన్నారా ఉంటే నిద్రపోతు న్నారా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి కూరగాయల ధరలను అదుపులోకి తీసుకురావాలని ప్రజలు కాదయపడుతున్నారు

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉషా నర్సింగ్ హెూమ్ నందు 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు వితరణ చేశారు. పట్టణానికి చెందిన బి.ఎస్.ఎన్.గుప్తా 27వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు ఉషా నర్సింగ్ హెూమ్ వైద్యు లు డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా వారి జయంతి, వర్ధంతిలకు పేదలకు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు వితరణ చేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చెన్నంశెట్టి దినేష్, ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ సెక్రటరీ డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ విజయ్ భాస్క ర్, రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు రవి ప్రకాష్, డాక్టర్ కె మాధవరెడ్డి, విన్సెంట్, గోపీకృష్ణ, ప్రసాద్, పాదర్తి వెంకటేశ్వర్లు, ప్రమీల, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, వలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 29న జరగనున్న సిపిఐ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

---- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య ----

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రజలను చైతన్య పరిచేందుకు రాష్ట్రంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభమైన బస్సుయాత్ర ఈనెల 29న నెల్లూరు నగరానికి చేరుకుంటున్న సందర్భంగా కందుకూరు నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు బస్సు యాత్రకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాల కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి పి.మాలకొండయ్యతో పాటు సిపిఐ నియోజకవర్గం కార్య దర్శి సురేష్‌బాబు హాజరయ్యారు కార్యక్రమంలో మాలకొండయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో మరింత దారుణ పరిస్థితిలో ఉన్నాయని అభివృద్ధి కుంటుబడిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు ఈ క్రమంలో ప్రజలను చైతన్య పరిశ్రమకే ఈ బస్సు యాత్ర సిపిఐ ప్రారంభించిందన్నారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విలువ కలిగిన స్టీల్ ప్లాంట్‌ను అతి తక్కువ ధరకు విక్రయించడానికి పూనుకున్న సందర్భంలో ఆ ప్రాంతం నుండే బస్సుయాత్ర ప్రారంభమైందని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు చేస్తుందని వాటిని తిప్పికొట్టేందుకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు పై ప్రజలను చైతన్య పరిచేందుకు బస్సుయాత్ర జరుగుతుందన్నారు ఈ బస్సు యాత్ర నెల్లూరు నగరానికి తరలివచ్చే సందర్భంలో ఒక్క నిమిషం కూర్చో ప్రతి ఒక్కరు బస్సు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సురేష్ బాబు పలు అంశాలపై ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్న అంశాల గురించి నియోజకవర్గంలో సిపిఐ పోరాటాల వలన ప్రారంభమైన రామాయపట్నం పోర్టు గురించి మాట్లాడారు కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆనందమోహన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఓంకార్ శ్రీనివాసులు సిపిఐ నాయకులు కొండయ్య శీను శ్రీరామ్మూర్తి నత్త రాము హరిబాబు మాధవరావు తదితరులు పాల్గొన్నారు

## స్పందన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక మెడికవర్ ఆసుపత్రి వెనక వైపున డ్రైను కాలువ సమస్యతో పాటు ధనలక్ష్మి పురం, వావిలేటి పాడు ప్రాంతాలకు సంభందించిన "జగనన్నకు చెబుదాం", స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 17/3 ఆకుతోట హరిజన వాడ వార్డు సచివాలయాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు.సచివాలయంలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్లు...

విశాలాంధ్ర - మర్రిపాడు: మండల పరిధిలోని చుంచులూరు గ్రామంలో శ్రీ ఇంద్రాక్షి అమ్మ వారి తిరునాళ్ల శుక్రవారం వైభవంగా జరిగాయి. అమ్మవారికి పూలంగి సేవ,పాలాభి ,షేకం ,పంచామృతాభిషేకం, చందనాభిషేకం,నారికేల ఫలాభిషేకం, సామూహిక వరలక్ష్మి వ్రతం,పల్లకీ సేవ,పొంగళ్ళు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తిరు ణాళ్ళ మహోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సహకారబ్యాంకులను లాభాలబాటలో నడపండి : మంత్రి

విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: రెండు రోజుల సీఈవోల సదస్సును ప్రారంభించిన మంత్రి గోవర్ధన్ రెడ్డి సహకార బ్యాంకులకు ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుంది సహకార బ్యాంకుల అభివృద్ధికి సీఈ ఓలు చిత్తశుద్ధితో పనిచేసి లాభాలబాటలో నడపాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం నెల్లూరు కేంద్ర సహకార బ్యాంకులో ఉమ్మడి 13 జిల్లాల డీసీసీ బ్యాంకుల సీఈఓల రెండు రోజుల సదస్సును మంత్రి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వివిధ హెూదాల్లో పనిచేసి రైతులు, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన సహకార బ్యాంకుల సీఈవోలకు పూర్తి పరిజ్ఞానం ఉంటుందని, వీరంతా భవిష్యత్తులో మరిన్ని గొప్ప నిర్ణయాలు తీసుకొని సహకార బ్యాంకుల బ్యాంకుల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్క జిల్లాలో ఈ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసుకోవడం వల్ల అందరూ కలిసి బ్యాంకుల అభివృద్ధికి నిర్ణయాలు తీసుకుని అవకాశం కలుగు తుందని, ఇది మంచి పరిణామమని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకార రంగానికి ఎంతో ప్రాధా న్యత ఇస్తున్నారని, ఆయన ఆలోచన విధానం, చేపడుతున్న కార్యక్ర మాల వల్ల నష్టాల్లో ఉన్న సహకార బ్యాంకులు లాభాల బాట పట్టా యని చెప్పారు. సహకార చట్టాలను సవరణ చేసి ఆప్కాబ్, డిసిసిబి జనరల్ బాడీలో బ్యాంకింగ్, ఆడిటింగ్ రంగాల్లో నిష్ణాతులైన వారిని సభ్యులుగా చేర్చి, వారి సూచనలు, సలహాల మేరకు సులభతరంగా రైతులకు రుణాలు మంజూరు చేయడం, బ్యాంకింగ్ కార్యకలాపాలు మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు.సహకార రంగానికి ఒక బ్రాండ్ ఉండాలని సరికొత్త లోగోను కూడా రూపొందించామని,ఇటీవలే ఈ లోగోను ముఖ్య మంత్రి ఆవిష్కరించి సంతృప్తివ్యక్తం చేసినట్లుమంత్రి చెప్పారు.రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న బ్యాంకులకు తమ ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి పేర్కొ న్నారు. ప్రభుత్వం నిర్ణయాలతోనే ఎన్నో ఏళ్లుగా నష్టాలు చవిచూసిన కర్నూలు, కడప సహకార బ్యాంకులు లాభాల బాట పట్టాయని, ఏలూరు బ్యాంకును కూడా గాడిలో పెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టి నట్లు మంత్రి స్పష్టం చేశారు. కార్పొరేట్ బ్యాంకులకు వారి వ్యాపా రమే ప్రధాన లక్ష్య మని, మన సహకార బ్యాంకులకు రైతుల ప్రయో జనాలు లక్ష్యమని, ఆ దిశగా రైతులకు విస్తారంగా తక్కువ వడ్డీకే వ్యవ సాయ, బంగారు రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు.పొదుపు మహిళలకు కార్పొరేట్ బ్యాంకు కూడా 9శాతం వడ్డీకే రుణాలు అందిస్తున్నాయంటే దానికి ప్రధాన కారణం సహకార బ్యాంకులు రుణాలు మంజూరు చేయడమేనని మంత్రి గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి సహకారంతో సహకార బ్యాంకుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. నెల్లూరుసహకార బ్యాంకుకు ఎంతో ఘన చరిత్ర ఉందని, ఈ కాన్ఫరెన్స్‌కు నెల్లూరు వేదిక కావడం శుభ పరి ణామ మన్నారు. గతంలో సుమారు 400 కోట్ల మేర ఉన్న నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ బ్యాంకు వ్యాపారం తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత నాలుగు రెట్లు పెరిగి సుమారు 2వేల కోట్లకు చేరడం గర్వకారణంగా ఉందన్నారుకార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా డిజిటలైజేషన్ చేస్తున్నాం. ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలు, నూతన టెక్నాలజీతో సహకా రబ్యాంకుల్లో అనేకసంస్కరణలు చేపడుతున్నట్లు ఆప్కాబ్ చైర్ పర్సన్ ఝాన్సీరాణి వెల్లడించారు. ఈ-ఆఫీసు, ఈ స్టాం పింగ్, ఆన్లైన్ సర్వీ సులు ఇలా అన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్ పై బ్యాంకు కార్యకలాపాలు చేపడుతున్నట్లు చెప్పారు. దేశంలోని సహకార బ్యాం కును అగ్రస్థానంలో నిలిపేలా అందరి సహకారంతో కృషి చేస్తున్నామ న్నారు. పెట్రోల్ బంకులు, గోడౌన్లఏర్పాటులో ముందున్నా మన్నారు. పల్లె పల్లెకి సహకార బ్యాంకుల సర్వీసులను విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆమె చెప్పారు. 24 గంటల్లో పంట రుణాలు మంజూరు చేసేలా డిజిటలైజే షన్‌కు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు ఎన్డిసిసి బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు 24 గంటల్లో పంట రుణాలు మంజూరు చేసేలా బ్యాంకు డిజిటలైజేషన్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఎన్‌డిసిసి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారా యణకోరారు. పారదర్శకంగా, ఎక్కడా రాజీ పడకుండా ప్రతిభ కలిగిన ఉద్యోగులను ఎంపిక చేసుకుని రైతులకు నాణ్యమైన సేవలందిస్తున్నట్లు ఆయన చెప్పారు. బ్యాంకు పాలక మండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది అందరి సహకా రంతో సుమారు 1800 కోట్ల మేర వ్యాపార కార్య కలాపాలు సాగిస్తు న్నట్లు చెప్పారు. ఖాతాదా రులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా శక్తి వంచన లేకుండా బ్యాంకు అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండు మొబైల్ ఎటిఎంలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. పొదుపు మహిళలకు సంబం ధించి రూ 2.50 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆప్కా బ్ ఎండి శ్రీనాథ్ రెడ్డి, ఆప్కాబ్ సీజీఎం రాజయ్య, నాబార్డ్ జనరల్ మేనేజర్ జయ కన్నన్, నెల్లూరు డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారా యణరెడ్డి, సీఈఓ శంకర్‌బాబు, డిసిఓసుధా భారతి, 13జిల్లాల సహకార బ్యాంకుల సీఈఓలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పంపిణీపై సమీక్ష



విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని లేఅవుట్లలో టిడ్కో ఇండ్ల ప్లాట్ల మీద సమీక్షా సమావే శాన్ని కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ 365చ.అ., 430చ.అ.ఇండ్ల ప్లాట్ల లోన్ల మం జూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీచే శారు. బ్యాంకు లోన్ కు అర్హులైన లబ్దిదారులకు రుణాల మం జూరును సులభతరం చేయా లని సూచించారు. రుణాల మం జూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తిచేసి లోన్ అందేం దుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షిం చాలని కమి షనర్ అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో ఈ.ఈ., డీ .ఈ.ఈ.హౌసింగ్ విభాగ సిబ్బంది, మెప్మావిభాగం పిడి,సిఎమ్ఎమ్,సిఓ,ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో లేఔట్ పరిశీలించిన ఎంపీడీవో



విశాలాంధ్ర - వరికుంటపాడు : వరికుంటపాడు మండలంలోని రామాపురం హుస్సేన్ నగర్ గ్రామాల్లోని జగనన్న కాలనీ లేఅవుట్ పరిశీలించిన ఎంపీడీవో చేవూరి శ్రీదేవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్ధిదారులు త్వరత గతిన ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని అం దుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ సూచించారు. అంతేకా కుండా జగనన్న లేఔట్‌లో ఏర్పాటు చేసిన బోరులో మోటర్ త్వరగా ఏర్పాటు చేయాలని ఆర్డ బ్ల్యూఎస్ ఏఈ కు ఆదేశాలు ఇచ్చారు. తద్వారా లబ్ధిదారులు నిర్మాణం చేపట్టుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మండలంలో జగనన్న కాలనీలో వేగవంతంగా ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నంవారి వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పోతుల

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని పోకూరు గ్రామానికి చెందిన మన్నం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం సందర్భంగా వధువును కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు స్థానిక పార్టీ నాయకులుతో కలిసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పోతుల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టంపై సదస్సు



విశాలాంధ్ర - ముత్తుకూరు : ఉపాధి హామీ చట్టం రక్షణ కోరుతూ ఈనెల 27వ తేదీన మండలంలోని బ్రహ్మదేవుని వద్ద సదస్సు నిర్వహి స్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకం కింద 98 లక్షల కోట్లు కేటా యిస్తే కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటా యించి గత ఏడాది కంటే ఈ ఏడాది 33% కోత విధిం చింది అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో అనేక మంది వ్యవ సాయ కూలీలు అధికంగా చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగంలో ఏర్పడ్డ సంక్షోభం కారణంగా రైతులు ప్రస్తుతం రైతు కూలీలుగా మారిపో యారన్నారు. అలాంటి వారికి ఈ ఉపాధి హామీ పథకం వల్ల కనీసం కూలి గిట్టుబాటు అయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచే ప్రయత్నంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫోటో సిస్టం, రెండు పూటలా పనిచేసే విధానాన్ని తీసుకుని వచ్చిందని అందువల్ల ఉపాధి కూలీలకు ఇది తీవ్రంగా నష్టం చేకూరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగాద్చేందుకై వేసవిలో పనిచేసే చోట ఏర్పాట్లు కూడా లేకుండా చేసిందన్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ వేధింపులు తిరిగాయని ఈ పథకంలో పనిచేసే వారిపై రాజకీయ వేధింపులు ఉండడం విచారకర మన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి ఈ పథకం వల్ల కలిగే ఇబ్బంది ఏమిటో అర్థం కావడం లేదన్నారు. వామ పక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వం పోరాటం చేసి ఉపాధి హామీ చట్టం తీసుకుని వచ్చారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మనలో ప్రధాన కార్యదర్శి దుంపల ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు బ్రహ్మదేవం మోహనయ్య, సలాం, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రపై రాళ్లు విసిరిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి , అక్రమాలు మరియు అరాచకాలు పెట్రేగిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు , పడుతున్న కష్టాలు స్వయంగా తెలుసుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పేరుతో ప్రజలతో మమేకమై పాదయాత్ర చేస్తుంటే నూజివీడు దగ్గర వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రౌడీ మూకలు శుక్రవారం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాళ్లు విసరడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న లోకేష్ బాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే చూస్తూ ఓర్వలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాదయాత్ర చేస్తున్న వారిపై రాళ్ళు విసిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను , రౌడీ మూకలను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ అధికారులు వారిని వదిలిపెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు దుర్మార్గమన్నారు. పోలీసు యంత్రాంగం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు , కార్యకర్తలకు రక్షణగా ఉండాలే తప్ప అధికార పార్టీ నాయకులకు సహకరించి దాడి చేయించేవిధంగా వారికి పోలీసులు అండగా నిలబడడాన్ని మోషే తప్పుపట్టారు. పాదయాత్ర సందర్భంగా ఘర్షణ వాతావరణం చోటుచేసుకుందంటే దానికి పోలీసు అధికారులే బాధ్యత వహించాలన్నారు. పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాళ్లువిచిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరిమూకలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మోషే డిమాండ్ చేశారు.

## ఆధార్ లింకు తప్పనిసరిగా చేయించుకోవాలి: ఏపీఓ

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: ఉపాధిహామీ కూలీలు బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ కార్డు నెంబర్ తప్పనిసరిగా లింకు చేయించుకోవాలని ఏపీఓ ఉమామహేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని వలేటివారిపాలెం గ్రామపంచాయతీలోని గాంధీనగర్ లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి వారికి తగుసల హాలు చూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి ఆధార్ పేమెంట్‌లు జరుగుతాయని కనుక ప్రతి ఒక్క ఉపాధిహామీ కూలి తమ బ్యాంకు అకౌంట్‌కి తమ ఆధార్ నెంబర్ ను లింకు చేయించుకోవా లని అన్నారు బ్యాంకు అకౌంట్‌కి ఆధార్ నెంబర్ లింకు కాకుండా ఏదైనా ఇబ్బందులు తలెత్తినా మీ పోస్ట్ ఆఫీసులో అకౌంట్ చేయించుకోవాలని తెలిపారు.ఉపాధిహామీ పనులకు ఉదయం 6గంటల నుండి 10.30వరకు పనులు చేసుకొని ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు ప్రకారం పని చేసి ప్రభుత్వం నిర్ణహించిన కూలి 272రూపాయలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి సింహాద్రి, సీనియర్ మేట్ దండెబోయిన కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసి అన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షిస్తాయి అమ్మవారి ఆలయంలో రెండవ శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరిం చుకొని శుక్రవారం నాడు దేవస్థానంలో 100 మంది ముత్తైదువులుచే ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వహించుట జరిగింది. దేవస్థానం నందు గల కళావేదిక పై శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేకపుష్పాలంకరణ చేసి ఆలయ అర్చకులు అత్యంత వైభవముగా శ్రావణ వరలక్ష్మి వ్రతంకార్యక్రమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థాన చైర్మన్ శ్రీ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వ హణాధి, కారి శ్రీ డబ్బుగుంట వెంకటేశ్వర్లు దంపతులు, పాలక మండలి సభ్యులు శ్రీ తిరువా యిపాటి నందకుమార్ , శ్రీమతి తిరుమూరు సుప్రజా , శ్రీ గుమ్మా రఘు రామయ్య , శ్రీమతి అములూరు విమల, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు. వరలక్ష్మి వ్రతం శుక్రవారం సందర్భముగా ఆలయం నందు భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్ల ను దర్శించు కున్నారు. భక్తులు సౌకర్యార్థం క్లాత్ పందిరి, త్రాగునీరు, ఉచిత ప్రసాదములు, క్యూ లైన్, ఉచిత అన్నదానం తదితర ఏర్పాట్లు ఆలయ అధికారులు పర్యవేక్షించారు.శుక్రవారం సందర్భ ముగా సాయంత్రం శ్రీకామాక్షితాయిఅమ్మవారికిసామూహికకుంకుమార్చన,పల్లకిసేవ నిర్వహించారు.

## జగనన్న కాలనీల పరిశీలన



విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: జగనన్న కాలనీ లే అవుట్లను శుక్రవారం కమిషనర్ వికాస్ మర్మత్ పరిశీలించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమిం చుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీ లే అవుట్లలో అవసర మైన మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవెలింగ్ పనులు, పెయిం టింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతు లను కల్పించి నిర్మాణ పనుల ను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమిషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మా ణ పనులు పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచిం చారు. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకం ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించి, ఫినిషింగ్ పనులనుపూర్తిచేయాలని,త్వరితగతినగృహాలనులబ్ధిదారులకుఅప్పగించాలనికమిషనర్ సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: స్వచ్ఛభారత్ పంచాయతీ కార్మికుల వేతనాలు పెండింగ్ బకాయిలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు ఎంపిడిఓ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకు సిఐటియు నాయకులతో పంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికుల కు 9 నెలలు పంచాయతీ కార్మికులకు ఏడు నెలలు పర్మినెంట్ ఉద్యోగులకు 11 నెలల వేతనాలను ఇంతవరకు రాని మొండి బకాయిలను చెల్లించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఉదయం లేవగానే నిత్యం పంచాయతీ పారిశుద్ధ్యంలో ఉండే కార్మికులు వారి కుటుంబ దుర్భర స్థితిలో గడుపుతున్నారని ఎన్ని నెలలు గడుస్తున్న ఇంతవరకు ఎటువంటి చర్య లేకపోవడం బాధాకర మన్నారు. ప్రస్తుత నిత్యావసరాలు కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు పెండింగ్లో ఉన్న బకాయిలను వేతనాలు చెల్లించి, ప్రభుత్వం నుండి కార్మికులకు రావాల్సిన నూనె సబ్బులు యూనిఫారంలో అందించి, డిపిఓ ఆదేశాల మేరకు 2022- 2023 ఉత్తర్వులను మంజూరు చేయాలన్నారు. ప్రతి నెల వేతనాలు అందేలా వారాంతర సెలవులు ప్రకటించాలన్నారు. విధులు నుండి తొలగించిన ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యులను బహిష్కరించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రమణయ్య చిన్నమ్మి, బాబు శేఖర్ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు

విశాలాంధ్ర - కావలి : శ్రావణ శుక్రవారం సందర్భంగా కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠం నందు 30వ వార్షికోత్సవం, సాముహిక వరలక్ష్మీవ్రతం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్, శ్రీనిధి ల్యాండ్ అండ్ డెవలపర్స్ అధినేత వేముల చెన్నకేశవ నాయుడు సహ కారంతో పత్రి బ్రహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం ను వేద పండితుల సమ క్షంలో శాస్త్రోతంగా నిర్వహించారు. రూరల్ మండలం లోని రాజువారి చింతల పాలెం గ్రామంలో శ్రీశ్రీ శ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కావలి పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీచక్రం మీద లక్ష్మిదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న ముత్తైదువులుతో బంగారు యంత్రం మీద లక్ష కుంకు మార్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ, పూలు, గాజులు అందజేశారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వేముల చెన్నకేశవులు నాయుడు దంపతులు చేతుల మీదుగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేశవులు నాయుడు మాట్లాడుతూ అమ్మవారి సేవలో నా వంతు సేవ చేసుకునే భాగ్యం కలగటం నా పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ వరలక్ష్మి వ్రతానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు అవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఉన్నంతవరకు నా వంతు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్రి వీర మహేష్ స్వామి, షాహుల్ హమీద్, దాకా శ్రీనివాసులు రెడ్డి, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సర్వతోముఖాభివృద్ధికి జగనన్న కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలుగా బాగుంటుందని నమ్మిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జగనన్న రైతుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏఎస్ పేట మండలం జమ్మవరం సచివాలయం పరిధిలోని కాకర్లపాడు, జమ్మవరం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు . గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు ఎం.రమణయ్య ,శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి ఆహ్వానం పలికారు. కాకర్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అందచేసిన పథకాలను వివరించి ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ లబ్దిని వివరించారు. అనంతరం సంక్షేమ లబ్ది కరపత్రాలను అందచేసి సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని గ్రామస్తులను కోరారు. కాకర్లపాడు గిరిజన కాలనీవాసులు తమకు శాశ్వత గృహాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్ల సౌకర్యం, కల్పించాలంటూ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ, హౌసింగ్ అధికారులను గిరిజనులకు పక్కాగృహాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. రెవెన్యూ అధికారులు రోజుల వ్యవధిలోనే పోజిషన్ సర్టిఫికేట్లు అందచేయాలని, గృహ నిర్మాణశాఖ అధికారులు గృహాల మంజూరు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసి గృహాలకు విద్యుత్ సౌకర్యం వచ్చేలా చూడాలన్నారు. దీంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ సలహాలు, ఈ క్రాప్ బుకింగ్ అన్ని గ్రామాల్లోనే అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దీని వల్ల రైతులకు ఎలాంటి శ్రమ లేకుండా వ్యవసాయానికి అవసరమైన అన్ని సమీపంలోని అందుబాటులోకి వస్తున్నాయని, దీంతో వారు బాగా పంటలు పండించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. అంతేకాక రైతు భరోసా కింద ముందస్తు పెట్టుబడి సాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. రైతులు తాము వేసే పంటలకు ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలని, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు, రైతు భరోసా నగదు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. అధికారులు వెంట ఉండి మీకు సహాయ సహకారాలు అందిస్తారని, రైతులు కూడా అధికారులకు సహకరించి ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తున్నామని, ప్రజలు తెలిపిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

**మరమగ్గాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే:** ధర్మవరం గ్రామంలో జగనన్న చేనేత కార్మికులకు అందజేసిన ఏడాదికి 24 వేల రూపాయలు నిధులతో నేత కార్మికుడు సుధాకర్ ఏర్పాటు చేసిన మరమగ్గాన్ని ఆయన పరిశీలించారు. మగ్గం గుంతలోకి దిగి మరమగం పనితీరును పరిశీలించి కొంతసేపు చీరను నేశారు. ముఖ్యమంత్రి గత నాలుగేళ్లుగా అందజేసిన నూతన నేస్తం నిధులతో ఈ మరమగ్గాన్నే ఏర్పాటు చేసుకున్నామని ఈత కార్మికుడు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన నేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజవోలు సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సంధాని భాష, ప్రజా ప్రతినిధులు దొరసానమ్మ, సుశీల ,వెంక రెడ్డి, నాయకులు కోటిరెడ్డి ,అయిత వెంకటేశ్వర్లు నాయుడు, యు శ్రీనివాసులు నాయుడు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, యానాదిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,రవి, సిరిగిరి వెంకటేశ్వర్ రెడ్డి రంగారెడ్డి, షబ్బీర్ భాష జిలాని, ముజీర్, జకీర్, షౌకత్ అలీ, సురా శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు